
17-04-2025
గురువారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 206 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## కేంద్రానికి సుప్రీం కోర్టు సూటి ప్రశ్న!

**హిందూ ట్రస్ట్‌లో ముస్లింలను అనుమతిస్తారా..?**



**సుప్రీం కోర్టు వక్ఫ్ చట్ట సవరణను సవాలు చేసిన పిటిషన్లను విచారిస్తూ, కొత్త చట్టంలోని అనేక నిబంధనలపై తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ముస్లింలేతరులను వక్ఫ్ కౌన్సిల్‌లో చేర్చడం, వక్ఫ్ ఆస్తుల నిర్వహణపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కపిల్ సిబల్ వంటి సీనియర్ న్యాయవాదులు కొత్త చట్టం రాజ్యాంగ ఉల్లంఘన అని వాదించారు.**

వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన అనేక పిటిషన్లను విచారించిన సుప్రీం కోర్టు, కొత్త చట్టంలోని అనేక నిబంధనల గురించి స్పందించింది. ముఖ్యంగా వక్ఫ్ ఆస్తులపై నిబంధనల గురించి కఠినమైన ప్రశ్నలు వేసింది. కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను చేర్చే నిబంధనపై సుప్రీంకోర్టు ఎక్కువ దృష్టి పెట్టింది.

...మిగతాది 2 లో

## అసలు చైనా వ్యూహం ఏంటి..?

**అమెరికాపై సరికొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తున్న డ్రాగన్**



అమెరికా - చైనా మధ్య ట్రేడ్ వార్ పీక్స్‌కి వెళ్తోంది. టారిఫ్‌లలో ఇరు దేశాలు తగ్గబోమని తేల్చేస్తూ.. ఉద్రిక్త పరిస్థితులను అంతకంతకు పెంచుతున్నాయి. ఈ క్రమంలో చైనా కీలక ఖనిజాల ఎగుమతిని నిలిపివేసింది. వెపన్స్, ఎలక్ట్రానిక్స్, కార్లు, విమానాలు, సెమీ కండక్టర్ల తయారీలో కీలకమైన ఖనిజాల ఎగుమతులను నిలిపివేసింది. చైనా కొత్త ఎగుమతి విధానాన్ని రూపొందిస్తుండటంతో అమెరికా ఇబ్బందికర పరిస్థితుల్లో పడటం ఖాయంగా కనిపిస్తోంది. ప్రపంచంలోనే రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా - చైనా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకి ముదురుతోంది. ఈసారి చైనా

...మిగతాది 2 లో

## స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీసులు



**జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 16:**

;తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో నోటీసులు ఇచ్చారు. ఈ నెల 12న స్మితా సబర్వాల్‌కు గచ్చిబౌలి పోలీసులు జారీ చేసినట్లు సమాచారం. ఇన్‌స్టాగ్రామ్‌లో తప్పుడు వీడియోలు ట్యాగ్ చేసినందుకు సీనియర్ ఐఏఎస్ అధికారికి బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 179 కింద ఆమెకు నోటీసులు జారీ చేసినట్లు గచ్చిబౌలి పీఎస్ ఎస్‌హెచ్‌వో మహ్మద్ హబీబుల్లా ఖాన్ తెలిపారు. ఇప్పటికే కంచ గచ్చిభూముల వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసి విచారణకు పిలుస్తున్న పోలీసులు.. తాజాగా స్మితా సబర్వాల్‌కు నోటీసులు జారీ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా.. మార్చి 31న హాయ్ హైదరాబాద్ అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. ఈ ఫొటో ఫేక్ ఇమేజ్‌గా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే సెక్షన్ 179 కింద ఆమెకు నోటీసులు జారీ చేశారు.

**తెలంగాణ పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీలేని కర్తవ్య నిర్వహణతో పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజా పాలనలో ఈ విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి విజయాలను తెలంగాణ పోలీసులు సాధించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.**




# తెలంగాణ పోలీసులకు అభినందనలు

దేశంలోనే అత్యుత్తమ పనితీరు కబరుస్తూ.. తెలంగాణ పోలీసు శాఖ అగ్రస్థానంలో నిలిచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రశంసించారు. తెలంగాణ పోలీసు శాఖకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాల్లో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచినట్లు 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 తేల్చింది. ఈ నివేదికను టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించాయి. ఇందులో తెలంగాణ పోలీసులకు గొప్ప గుర్తింపు దక్కడం వారి కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు సీఎం రేవంత్ రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి ట్వీట్ ద్వారా అభినందనలు తెలిపారు. శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజీలేని కర్తవ్య నిర్వహణతో పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజా పాలనలో ఈ విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి విజయాలను తెలంగాణ పోలీసులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆంధ్రప్రదేశ్ ఐటిరంగంలో గేమ్ ఛేంజర్ టిసిఎస్



- **మంత్రి నారా లోకేష్ కృషితో ఐటి హబ్ గా విశాఖ**
- **5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనలో మైలురాయి**

**జయభేరి, అమరావతి:**

ప్రఖ్యాత ఐటి దిగ్గజం టిసిఎస్ కు విశాఖలో 21.16 ఎకరాలను 99పైసలకు కేటాయిస్తూ రాష్ట్రప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ఎన్నికల హామీని నెరవేర్చేందుకు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. మంత్రి లోకేష్ గతఏడాది అక్టోబర్ లో ముంబయ్ లోని టిసిఎస్ హౌస్ ను సందర్శించి తమ రాష్ట్రంలో డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కు విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత టిసిఎస్ ప్రతినిధులతో నిరంతర చర్చలు సాగించి చివరకు విజయం సాధించారు. విశాఖలో టిసిఎస్ డెవలప్ మెంట్ సెంటర్ కోసం ఆ సంస్థ రూ.1370 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీనిద్వారా యువతకు 12వేల ఐటి ఉద్యోగాలు లభించనున్నాయి. ఐటి ఇన్వెస్టిమెంట్స్ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ గా దృష్టి సారించదనడానికి ఇదొక ఉదాహరణ.

...మిగతాది 2 లో



## రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు

- **కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు**
- **మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 16 :**

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు.అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని..

...మిగతాది 2 లో

## చెట్లను కొట్టే అధికారం ఎవరిచ్చారు

...మిగతాది 2 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## కేంద్రానికి సుప్రీం కోర్టు సూటి ప్రశ్న!

ఈ నిబంధనను ఆధారంగా చేసుకొని.. కేంద్ర ప్రభుత్వం ముస్లింలను హిందూ ఛారిటబుల్ ట్రస్టులలో భాగం కావడానికి అనుమతిస్తుందా? అంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ప్రశ్నిస్తూ.. "వక్ఫ్ బై యూజర్"ను ఎలా అనుమతించలేరని ప్రశ్నించింది, ఎందుకంటే చాలా మందికి అటువంటి వక్ఫ్‌లను నమోదు చేసుకోవడానికి అవసరమైన పత్రాలు ఉండవు. దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరసనలకు దారితీసిన కొత్త వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ 73 పిటిషన్లు దాఖలు అయ్యాయి. పిటిషనర్లలో ఒకరి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ.. కొత్త చట్టంలోని అనేక నిబంధనలు మతపరమైన వ్యవహారాలను నిర్వహించుకునే స్వేచ్ఛకు హామీ ఇచ్చే రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘిస్తున్నాయని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఐటిరంగంలో గేమ్ ఛేంజర్ టిసిఎస్


విశాఖ నగరాన్ని ఐటి హబ్ గా మార్చడానికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిలో టిసిఎస్ గేమ్ ఛేంజర్ కాబోతోంది. ఆంధ్రప్రదేశ్ ఐటీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. విశాఖలో డాటా సెంటర్ల ఏర్పాటుకు ప్రముఖ సంస్థలు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ప్రభుత్వ నిర్వాకంతో ఐటి హిల్స్ నుంచి పారిపోయిన కంపెనీలన్నీ ఒక్కొక్కటిగా రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయి. రాష్ట్ర ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చుతున్నాయి. ఫలితంగా గత 10నెలల్లో 8లక్షల కోట్ల పెట్టుబడులు, 5లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు వివిధ పారిశ్రామిక సంస్థలు ముందుకొచ్చాయి. బడా సంస్థలను ఆకర్షించేందుకు వివిధరకాల ప్రోత్సాహకాలు ఇవ్వడం ప్రభుత్వాల వ్యూహంలో భాగం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గతంలో గుజరాత్ సిఎంగా పనిచేసే సమయంలో టాటా మోటార్స్‌ను గుజరాత్‌లోని సనంద్‌కు తీసుకెళ్లేందుకు 99 పైసలకు భూమిని కేటాయించారు. ఇది గుజరాత్‌లోని ఆటో పరిశ్రమకు ఒక మైలురాయిగా నిలచింది. అదేతరహాలో ఎపిలో టిసిఎస్ కు భూములు కేటాయించి ఐటి పరిశ్రమకు జవసత్వాలు నింపేందుకు కృషి జరుగుతోంది.

గత అయిదేళ్లుగా రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన ఐటిరంగానికి జవసత్వాలు నింపే దిశగా మంత్రి లోకేష్ చర్యలు చేపట్టారు. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన ఐటి, ఎలక్ట్రానిక్స్ పాలసీలను ప్రకటించారు. దేశంలో మరే రాష్ట్రంలోని లేనివిధంగా అత్యుత్తమ ప్రోత్సాహకాలతో 202429 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ తయారీ విధానం, ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్ & డిస్ప్లే ఫ్యాబ్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ & గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీలను ప్రకటించారు. అక్టోబర్ 25 నుంచి వారంరోజుల పాటు అమెరికాలో పర్యటించారు. సిలికాన్ వ్యాలీ, సీటెల్, న్యూయార్క్‌తో సహా ప్రధాన US నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. ఎపిలో పెట్టుబడి అవకాశాలపై ప్రపంచస్థాయి టెక్నాలజీ సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చలు జరిపారు.టెస్లా, గూగుల్, యాపిల్, అడోబ్, మైక్రోసాఫ్ట్, ఫాల్కాన్ ఎక్స్, సేల్స్ ఫోర్స్, జడ్ స్కాలర్ వంటి 100 ప్రముఖ కంపెనీల ప్రతినిధులను కలిసి రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు గల అనుకూలతలను వివరించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5ఏళ్లలో 5లక్షలు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.

## రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు

రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లుగా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## అసలు చైనా వ్యూహం ఏంటి..?



ఓ కొత్త ఆయుధాన్ని బయటకు తీసింది. అదే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్. ఈ ఖనిజాలు లేకుంటే ఆధునిక ప్రపంచ స్తంభించిపోతుంది. కార్ల తయారీ నుంచి క్షిపణుల వరకు.. స్మార్ట్ ఫోన్ల నుంచి విమానాల వరకు.. ప్రతిదీ ఈ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌తోనే తయారవుతాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా వస్తువులపై ప్రతీకార పన్నులు పెంచడంతో డ్రాగన్ కంట్రీకి కోపం వచ్చింది. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఎగుమతి నిలిపివేసింది. దీంతో అమెరికాలో ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఆయుధ పరిశ్రమలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. ప్రపంచంలో 90శాతం రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ చైనాలోనే ఉత్పత్తి అవుతున్నాయి. అమెరికాలో ఒక్క గని మాత్రమే ఉంది. దీంతో అగ్రరాజ్యం పూర్తిగా చైనాపైనే ఆధారపడాల్సి వస్తోంది. శాశ్వత అయస్కాంతాలు, ఇతర ఉత్పత్తుల ఎగుమతిని కూడా చైనా నిలిపివేయడంతో వీటిని భర్తీ చేయడం అమెరికాకు కష్టమే. ఈ నిర్ణయం రెండు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం అమెరికాకు మాత్రమే కాకుండా మిగతా దేశాలకు కూడా చైనా ఎగుమతులు నిలిపివేసింది. ఖనిజాల తవ్వకం.. ప్రాసెసింగ్‌పై తన ఆధిపత్యాన్ని చూపించేందుకు చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్టు క్లియర్‌గా కనిపిస్తోంది. అమెరికా కొన్ని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నిల్వ చేసినప్పటికీ.. అది సైనిక కాంట్రాక్టర్లకు శాశ్వతంగా సరఫరా చేయడానికి ఏమాత్రం సరిపోదు. హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌పై ఆంక్షలు చాలా కీలకంగా మారాయి. అయస్కాంతాలు ఎలక్ట్రిక్ కార్లు, డ్రోన్లు, రోబోట్లు, క్షిపణులు, అంతరిక్ష నౌకలు, గ్యాసోలిన్‌శక్తితో నడిచే కార్ల తయారీకి అవసరం. ఇవి జెట్ ఇంజన్లు, లేజర్‌లు, కార్ హెడ్‌లైట్లు, కొన్ని స్పార్క్ ప్లగ్‌లు, కెపాసిటర్‌ల తయారీకి అవసరం. ఇవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సర్వర్‌లు, స్మార్ట్‌ఫోన్‌లకు శక్తినిచ్చే కంప్యూటర్ చిప్‌లలోని విద్యుత్ భాగాలు. చైనా ఈ చర్యతో అమెరికాకు పెద్ద షాక్ ఇచ్చింది. అమెరికా ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొంటుందో చూడాలి..! చైనా ఆంక్షలతో అమెరికా ఏం చేయబోతుందన్నది కీలకంగా మారింది. ఫైటర్ జెట్స్ మిస్సైల్స్‌లో వాడే అరుదైనా N d f e B .. నియోడిమియంఐరన్ బోరాన్ పై అమెరికా సహా చాలా దేశాలు చైనాపై ఆధారపడ్డాయి. భద్రతా కారణాల దృష్ట్యా చైనాపై ఆధారపడటం తగ్గించాలని జో బైడెన్ హయాంలోనే అమెరికా నిర్ణయించింది. అమెరికాలోనే ఆ మెటల్ ను ఉత్పత్తి చేయాలని సంకల్పించింది. చాలా సంస్థలు చైనాపై ఆధారపడిన క్రమంలో ఆ వినియోగాన్ని తగ్గించేందుకు దిగుమతిపై టారిఫ్ పెంచాలని అప్పట్లోనే నిర్ణయించారు. చైనాపై ఆధారపడ్డం తగ్గిపోయి.. సొంతంగా ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం పెరుగుతుందన్నది అమెరికా ఆలోచనగా కనిపిస్తోంది. సుంకాల సెగతో హీట్ పుట్టిస్తున్న ట్రంప్ నిర్ణయాలు పారిశ్రామిక ప్రగతిని అడ్డుకుంటుందనే చర్చ జరుగుతోంది. టారిఫ్‌ల పెంపుతో చైనా నుంచి దిగుమతి చేసుకునే మెటల్ కాస్ట్ పెరుగుతుందని.. దీంతో వినియోగదారులపై అధిక భారం పడుతుందని ఇప్పటికే కంపెనీలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పుడు ఏకంగా చైనా ఎగుమతులే నిలిపివేయడంతో అమెరికా ఏం చేయబోతుందన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా కనిపిస్తోంది. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకుంటారా..? ఢీ అంటే ఢీ అంటూ వాణిజ్య యుద్ధాన్ని కంటిన్యూ చేస్తారా చూడాలి..!

# గుజరాత్ టార్గెట్‌గా అడుగులు

**భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు వచ్చింది. గుజరాత్ వేదికగా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో అగ్రనేతలంతా కలిసి రోడ్ మ్యాప్ రెడీ చేశారు. పార్టీని ప్రక్షాళన చేయడానికి నాయకులంతా సిద్ధమయ్యారు. అధికారానికి దూరమై దశాబ్దం దాటిపోగా.. పార్టీని గద్దెనెక్కించడానికి కార్యవర్గమంతా కష్టపడాలని దిశానిర్దేశం జరిగింది. ఇప్పుడిక కాంగ్రెస్ సంకల్పం మరింత బలంగా తయారయ్యిందనే టాక్ వినిపిస్తోంది. కాంగ్రెస్‌లో వచ్చిన కొత్త ఉత్సాహంతో రాబోయే రోజుల్లో రాజకీయం మరింత వేడెక్కనుంది.**



బిజెపి కంచుకోటలో కీలక సమావేశాన్ని నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్ వ్యూహాలను మార్చుతోంది. దశాబ్దం పైగా కేంద్రంలో అధికారానికి దూరమైన పార్టీని తిరిగి గద్దెనెక్కించడానికి సిద్ధమయ్యింది. ప్రధాని మోడీ సొంత గడ్డ గుజరాత్ వేదికగా భారత జాతీయ కాంగ్రెస్ CWC, AICC విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులంతా ఏప్రిల్ 8న గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సమావేశమయ్యారు. గుజరాత్ రాష్ట్రంలో గత 30 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ గెలవలేదు. అయితే, కాంగ్రెస్ కొత్త ప్లాన్ అక్కడి నుండే మొదలుపెట్టాలనే ఉద్దేశంతో.. ఏప్రిల్ 8, 9 తేదీల్లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 84వ జాతీయ సమావేశంలో తదుపరి రాజకీయ వ్యూహాలకు రోడ్ మ్యాప్ రెడీ చేశారు.గత 64సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గుజరాత్‌లో జరగడం ఇదే మొదటిసారి. సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ఓన్ చేసుకుంటున్న భారతీయ జనతా పార్టీ అసలు స్వరూపం వేరంటూ కాంగ్రెస్ అగ్రనేతలంతా ఈ వేదికపై విరుచుకుపడ్డారు.

మహాత్మా గాంధీతో పాటు పటేల్, నెహ్రూలకు అసలు వారసులం మేమేనంటూ కాంగ్రెస్ మరోసారి బల్లగుద్ది చెప్పింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కొంత మెరుగైన ప్రదర్శన చేసిన కాంగ్రెస్.. తర్వాత జరిగిన పలు రాష్ట్రాల ఎన్నికల్లో పరాజయాల నుండి కోలుకోవడానికి ఇదొక కీలక వేదికగా మారింది.ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సిడబ్ల్యుసి సమావేశంలో.. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులతో సహా 169 మంది నేతలు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీలను సంస్థాగత కేంద్రంగా ఎలా మార్చాలనే దానిపై ఈ వేదిక కీలకంగా చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే, రణదీప్ సుర్జేవాలా నేతృత్వంలోని 15 మంది సభ్యుల ముసాయిదా కమిటీ ఈ సమావేశానికి సంబంధించిన తీర్మానాలను ఖరారు చేశాయి.

వీటిలో.. మొత్తం రాజకీయ, సంస్థాగత పరిస్థితులపై ఒక ముసాయిదా తయారుచేయాగా.. మరోకటి, ప్రత్యేకంగా గుజరాత్‌పై తీర్మానం చేశారు. ఇక, ఈ తాజా సమావేశంలో భాగంగా.. పార్టీ భవిష్యత్తు ప్రణాళికలు, కీలకమైన జాతీయ విషయాలు, అంతర్గతంగా సంస్థాపరమైన అంశాలు, రాబోయే ఎన్నికల వ్యూహాలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కీలక చర్చలు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సిపిపి చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ.. ఇతర ప్రముఖ కాంగ్రెస్ నాయకులంతా పాల్గొన్నారు. ఈ సమావేశాల మొదటి రోజున సర్దార్ పటేల్ స్మారక చిహ్నం వద్ద కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగ్గా.. ఇక్కడ సీనియర్ నాయకులు సంస్థాగత పునరుద్ధరణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నారు. తర్వాత ఏప్రిల్ 9న.. సబర్మతి నది ఒడ్డున ప్రతినిధుల సమావేశం జరిగింది. ఇక్కడ 17వందల 25 మంది ఏఐసీసీ సభ్యులతో సహా దాదాపు 2 వేల మంది ప్రతినిధులు పార్టీ రూపొందించిన కొత్త రోడ్‌మ్యాప్‌పై ఆమోద ముద్ర వేశారు.నేతలకు భవిష్యత్ ప్రణాళికలపై స్పష్టత ఇచ్చారు అగ్రనేతలు. ఇందులో సైద్ధాంతిక శిక్షణ, సోషల్ ఇంజనీరింగ్, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను ఎదుర్కోవడం, పార్టీ అనుకూల కథనాన్ని రూపొందించడం.. ఎన్నికలు, నిధులు, మీడియా, సోషల్ మీడియా, పార్టీ ఆస్తులు, వాటి నిర్వహణకు సంబంధించిన అంశాలను కూడా చర్చించారు.

ఇప్పటికే, కేంద్ర నాయకత్వం ఢిల్లీలో మూడు బ్యాచ్‌లుగా 862 జిల్లా అధ్యక్షులతో సమావేశం అయ్యింది. రాబోయే రోజుల్లో వారి అధికారాన్ని ఎలా నిర్వహించాలనే దానిపై కీలక చర్చలు జరిగాయి. సమావేశంలో ఖర్గే, రాహుల్

> **మొదటి రోజున సర్దార్ పటేల్ స్మారక చిహ్నం వద్ద కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగ్గా.. ఇక్కడ సీనియర్ నాయకులు సంస్థాగత పునరుద్ధరణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నారు. తర్వాత ఏప్రిల్ 9న.. సబర్మతి నది ఒడ్డున ప్రతినిధుల సమావేశం జరిగింది. ఇక్కడ 17వందల 25 మంది ఏఐసీసీ సభ్యులతో సహా దాదాపు 2 వేల మంది ప్రతినిధులు పార్టీ రూపొందించిన కొత్త రోడ్‌మ్యాప్‌పై ఆమోద ముద్ర వేశారు.నేతలకు భవిష్యత్ ప్రణాళికలపై స్పష్టత ఇచ్చారు అగ్రనేతలు.**

గాంధీలు పార్టీలో వికేంద్రీకరణకు పూర్తి మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే, గ్రౌండ్ లెవల్లో ఆఫీస్ బేరర్ల నియామకం, తొలగింపులపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

ఇక, రాష్ట్ర స్థాయి నాయకులు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించకుండా హెచ్చరికలు కూడా జారీ చేసినట్లు సమాచారఅభ్యర్థుల ఎంపికలోనూ కచ్చితమైన దిశానిర్దేశాలు జరిగాయి. జిల్లా అధ్యక్షులకు ఫుల్ పవర్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక నుంచి, కేంద్ర నాయకత్వం, జిల్లా అధ్యక్షుల మధ్య ప్రత్యక్ష, క్రమబద్ధమైన సంభాషణల కోసం ఒక కొత్త యంత్రాంగం కూడా ఏర్పాటు చేసారు. అలాగే, పార్టీ జిల్లా అధ్యక్షులు ఒక నిర్దిష్ట కాలం పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలనే నిర్ణయం కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.సర్దార్ వల్లభాయ్ పటేల్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మధ్య సంబంధం గురించి బిజెపి తప్పుడు కథనాలు వ్యాప్తి చేస్తుందనీ.. వీరిద్దరి మధ్య విభేదాలున్నట్లు ప్రచారం చేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. "వాస్తవంలో వీళ్లద్దరూ ఒకే నాణేనికి రెండు వైపులా ఉన్నారు" అని ఖర్గే వ్యాఖ్యానించారు. 140 సంవత్సరాల సుదీర్ఘ సేవ, పోరాట పటిమ గల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కుట్రలు జరుగుతున్నాయని ఖర్గే అన్నారు. బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ ని లక్ష్యంగా చేసుకుని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వారికి ఎటువంటి సహకారం లేదని అనడంపై ఇప్పుడు రాజకీయ వేడి రాజుకుంది.ఇక, కాంగ్రెస్ వర్కంగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడైన రాహుల్‌గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకూ దళిత, ముస్లిం, బ్రాహ్మణ ఓట్ల కోసం పార్టీ కొట్టుమిట్టాడుతుందనీ, అందుకే.. ఓబీసీ ఓటర్లు కాంగ్రెస్‌కు దూరమయ్యారని అన్నారు. దీనికి ఉదాహరణగా ఉత్తరప్రదేశ్‌ని ప్రస్తావించారు. 1991 నుంచి యూపీలో అధికారానికి కాంగ్రెస్ దూరంగా ఉందనీ.. అక్కడ, కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు మాత్రమే మద్దతిస్తుందనే ప్రచారం ప్రత్యర్థులు చేస్తున్నారనీ.. దీన్ని అడ్డుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.



# తెలంగాణ భూభారతి పోర్టల్ ద్వారా ల్యాండ్ రికార్డ్స్

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన భూభారతి పోర్టల్ ల్యాండ్ రికార్డ్స్ వ్యవస్థలో ఒక విప్లవాత్మకమైన మార్పు తెచ్చేందుకు సిద్ధమైంది. ఈ పోర్టల్ ను సీఎం రేవంత్ రెడ్డి ఏప్రిల్ 14వ తేదీ శిల్పకళా వేదికలో అధికారికంగా ప్రారంభించారు.

**ఫీచర్స్ ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం:**

భూమి రికార్డుల డిజిటలైజేషన్ భూభారతి పోర్టల్ ద్వారా సులభతరం అవుతుంది ముఖ్యంగా భూమికి సంబంధించిన రికార్డులన్నింటినీ డిజిటల్ రూపంలో భూ యజమానుల వివరాలను సైతం తెలుసుకునే అవకాశం ఈ పోర్టల్ ద్వారా కలుగుతుంది.

జిపిఎస్ ఆధారిత సర్వే నిర్వహించడం ద్వారా భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించే అవకాశం కలుగుతుంది. తద్వారా భూముల వివాదాలను తగ్గించే వీలు ఉంటుంది.

భూధార్ నెంబర్ నెంబర్ ద్వారా భూమిలో వివరాలను సులభంగా గుర్తించే అవకాశం లభిస్తుంది

ఇకపై భూముల రిజిస్ట్రేషన్ లో మ్యుటేషన్లు, అప్పీల్స్, సమీక్షలు, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవడము, నాలా రిజిస్ట్రేషన్ వాటి సేవలన్నింటికీ ఇది ఒకే ప్లాట్ ఫారంగా పని చేయనుంది. తద్వారా పలు రకాల భూ సంబంధిత సేవలు సులభతరం కానున్నాయి.

భూమి సంబంధిత వివాదాల వాటి పరిష్కారాలు న్యాయస్థానాలకు వెళ్లకుండానే రెవెన్యూ శాఖ ద్వారా పరిష్కరించేందుకు అప్పీల్స్ వ్యవస్థను కూడా ఇందులో ఏర్పాటు చేయనున్నారు. తద్వారా భూమి వివాదాలు పరిష్కారం అవుతాయి.

ప్రస్తుతం భూభారతి పోర్టల్ సేవలు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు.

**భూభారతి పోర్టల్ ద్వారా ల్యాండ్ రికార్డ్స్ ఎలా చెక్ చేయాలో తెలుసుకుందాం:**

భూభారతి పోర్టల్ ద్వారా ఇప్పుడు మీ భూమికి సంబంధించిన వివరాలు తెలుసుకోవడం అనేది చాలా సులభతరం అవుతుంది ముఖ్యంగా.

భూభారతి అధికారిక పోర్టల్ ద్వారా మీరు ఈ వివరాలను మీ పట్టా పుస్తకం ద్వారా తెలుసుకోవచ్చు. అయితే ప్రస్తుతం వెబ్సైట్ ఇంకా పైలట్ ప్రాజెక్టులో ఉన్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకు కాస్త సమయం పట్టే అవకాశం ఉంటుంది.

**స్టెప్ బై స్టెప్ గైడ్:**

భూభారతి పోర్టల్‌లో ల్యాండ్ రికార్డ్స్ చెక్ చేయడం

- **స్టెప్ 1:** ముందుగా భూభారతి కి సంబంధించిన అధికారిక వెబ్ సైట్లోకి వెళ్ళండి.



**భూభారతి పోర్టల్ అధికారిక వెబ్‌సైట్ ఇదే.**
https://bhubharatitelangana.govin

- **స్టెప్ 2:** ఇప్పుడు సైట్ ఓపెన్ అయిన అనంతరం. మీకు అందులో హోమ్‌పేజ్ లో ల్యాండ్ డీటెయిల్స్, ఆప్షన్ కనిపిస్తుంది. దీనిని క్లిక్ చేయాలి.
- **స్టెప్ 3:** ల్యాండ్ డీల్స్, ఆప్షన్ క్లిక్ చేసిన అనంతరం మీ భూమి ఎక్కడ ఉందో ఆ జిల్లా, మండలం, గ్రామం ఎంచుకోవాలి. లేదంటే, పట్టాదారు పాసుబుక్ నెంబర్, ఎంటర్ చేయడం ద్వారా కూడా మీ లాండ్ రికార్డ్స్ వివరాలు తెలుసుకోవచ్చు.
- **స్టెప్ 4:** ఇప్పుడు మీ పట్టా నంబర్ లేదా సర్వే నంబర్ ఎంటర్ చేసి సెర్చ్ చేయవచ్చు.
  మీ దగ్గర ఉన్న భూమి వివరాల ప్రకారం మీకు అనుకూలమైన ఆప్షన్ ఎంచుకుని, వివరాలు నమోదు చేయండి.
- **స్టెప్ 5:** మీరు అందజేసిన వివరాల మేరకు మీకు సమాచారం లభిస్తుంది. భూమి వివరాల్లో యజమాని పేరు, భూమి పరిమాణం, లొకేషన్ విలేజి, మండల, డిస్టిక్, భూధార్ నంబర్, రిజిస్ట్రేషన్ వివరాలు, మ్యూటేషన్ స్టేటస్ వివరాలు కనిపిస్తాయి. మీరు దీనిని ప్రింట్ చేసుకోవచ్చు. భూభారతి ప్రస్తుతం నాలుగు మండలాల్లో మాత్రమే పైలెట్ ప్రాజెక్టుగా అమలు అవుతోంది. కనక పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిన అనంతరం మీకు వివరాలు కనిపించే అవకాశం ఉంది.

# రజతోత్సవ సభకు సైనికుల్లా తరలిరండి

■ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ సమావేశం

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండలో బిఆర్ ఎస్ సమావేశం ఈనెల 27 తేదీన జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ముఖ్యకార్యకర్తల సమావేశం హాజరైన మాజీ మంత్రి వర్యులు జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ముఖ్య కార్యకర్తలు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్. కృష్ణా జలాలను చంద్రబాబు 72 శాతం వాడుకున్నాడు, చేతగాని తెలంగాణ ప్రభుత్వం 24 శాతం కూడా వాడలేదు. కృష్ణా జలాలను చంద్రబాబు వాడుకుంటున్నా జిల్లా మంత్రులెవ్వరు ఒక్క మాట ఎత్తడం లేదు. కృష్ణా జలాల విషయంలో బి ఆర్ ఎస్ మొత్తుకున్నా పట్టించుకునే వారు లేరు. మన తెలంగాణ చంద్రబాబు చేతుల్లోకి పోతుంది. పంచు కోవడం తప్ప అభివృద్ధి మీద సోయిలేని ప్రభుత్వం. రుణమాఫీ చేయకపోయినా, రైతుబంధు ఇవ్వకపోయినా, బ్యాంకు అప్పులు కూడా పుట్టకుండా పాలిస్తున్న చేతగాని ప్రభుత్వం. కాళేశ్వరం ఎండిపోతున్నా చలనం లేని ప్రభుత్వం. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మార్చాలని కేసీఆర్ ను కోరుకుంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలే కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలే డిమాండ్ చేస్తున్నారు. ఐదేండ్లు రేవంత్ ప్రభుత్వం కొనసాగాలని కోరుకుంటున్నాం. మీ ప్రభుత్వంలో మీ పార్టీ వాళ్లే పుల్ల పెడతారు, కాంగ్రెస్ అడ్డగోలు హామీలు, అడ్డగోలు మాటలు చెప్పి ప్రభుత్వంలోకి వచ్చింది. తెలంగాణ వచ్చాడా కేసీఆర్ సచ్చుడా అని అనుకున్నది సాధించిన కేసీఆర్ మీదే ప్రజల నమ్మకం. బంగారు తెలంగాణ కోసం ఎన్నో అద్భుతమైన పథకాలు పెట్టింది కేసీఆర్. కేసీఆర్ పెట్టిన పథకాలు కూడా ఎందుకు ఇవ్వడం లేదని ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారు. కాంగ్రెస్ మోసగాళ్ల పార్టీ, డిల్లీ గులాముల పార్టీ. కమీషన్లు వచ్చే పనులే చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. ఎవరైనా అడిగితే కేసులు పెడతామనుకున్న ప్రభుత్వానికి ప్రజలు తిరుగుబాటు చేస్తే పతనమే. ప్రజల ఆగ్రహం ముందు కాంగ్రెస్ తెలంగాణ నుండి పారిపోతది. ఇష్టం వచ్చిన మాటలు, బూతు మాటలు మాట్లాడి అబాసు పాలవుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టలేని చేతగాని ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే బిఆర్ ఎస్ కు ప్రజల బ్రహ్మరథం...అన్నీ బిఆర్ ఎస్ ఖాతాలోనే... రాక్షసుల పాలన, నరకాసుర పాలన కొద్ది రోజులే.. రజతోత్సవ సభకు సైనికుల్లా తరలిరండి.



## బీజేపీ హయాంలోనే దళితులకు ప్రాధాన్యం

■ దళిత వాడాలో బీజేపీ నాయకుల సహపంక్తి భోజనం.. బుద్ధి శ్రీనివాస్

**జయభేరి, మేడ్చల్ :**

బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడల్లా దళితులకు అత్యంత ప్రాధాన్యత కల్పించిందని మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ 40వ బూత్ అధ్యక్షులు ముక్కిడిగాళ్ళ మహేష్ ఇంట్లో గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజనం కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి తో కలిసి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొని భోజనం చేశారు. ఈ సందర్భంగా బుద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిని చేసిందని, ఆ తర్వాత గిరిజన మహిళ ద్రౌపతి ముర్మును రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందని శ్రీనివాస్ గుర్తు చేశారు. దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో పాటు సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమ న్యాయం ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. ఆ మహనీయుని ఆదర్శాలను, ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే ఆ మహనీయునికి మనం అందించే అసలైన గౌరవమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అమరం మోహన్ రెడ్డి, సముద్రాల కృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, మాజీ ఎంపీటీసీ ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, బీజేపీ నాయకులు, అర్జున్ బాబు, నవనీత, కవిత సుంకు నవీన్, గణేష్ రెడ్డి, శాంతన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కు శుభాకాంక్షలు


**జయభేరి, మేడ్చల్ :**

ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా ఎనికైన దాసోజు శ్రవణ్ కుమార్ బుధవారం శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ను గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు అమరం హేమంత్ రెడ్డి, భేరి బాలరాజు, పలువురు బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సైదాపూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

■ మంత్రి పొన్నం ప్రభాకర్

**జయభేరి, సైదాపూర్ :**




కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్షా 116 చొప్పున 60 మందికి చెక్కుల పంపిణీ అనంతర విశాల సహకార పరపతి సంఘం లి. సైదాపూర్ మండలం ఆధ్వర్యంలో సైదాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, విశాల సహకార పరపతి సంఘం మండల అధ్యక్షుడు కొత్త తిరుపతి రెడ్డి, ఆర్డీవో రమేష్ , ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఒకటో తేదీ పోతారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాం. ఎక్కడైనా అవసరముంటే అదనంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇస్తున్నాం. గత పంట కు సంబంధించిన సన్న వడ్లకు బోనస్ పెండింగ్ బిల్లులు లేవు ఎవరికైనా పేమెంట్ కాకపోతే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురండి. ఇప్పుడు కూడా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం. ఎవరు బయట అమ్ముకోవద్దు. అవే వడ్లు సన్న బియ్యం రూపంలో మనకు వస్తున్నాయి. దేశంలోనే మొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ అందిస్తున్నాం. రైతులకు రుణమాఫీ పూర్తి చేశాం. 168 కళ్యాణ లక్ష్మి చెక్కులు ఈ మండలానికి వచ్చాయి. గురుకుల పిల్లలకు మెస్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగింది. ధాన్యం కొనుగోలు లో ఎక్కడ అదనపు తూకం ఉండదు. రైతులకు ఏ కష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. సన్న బియ్యం పంపిణీ అద్భుతంగా జరిగింది. మా పైసలతో అంటున్న కేంద్ర ప్రభుత్వం మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదు. సన్న బియ్యం మీ ఇళ్లలోకి వచ్చి భోజనం చేస్తా. నీళ్ల కొరత ఉంటే చెప్పండి. ధరణి స్థానంలో భూ భారతి చట్టం తెచ్చాం రెవెన్యూ పరమైన భూపంచాయతీ ఉండద్దు భూమి అంటే ఆత్మగౌరవం అలాంటి పంచాయతీ లు ఇక ఉండదు. ఎస్సీ వర్గీకరణ పై చారిత్రక నిర్ణయం తీసుకున్నాం దేశంలోనే మొదటిసారి చట్టం తెచ్చాం. బీసీ కుల గణన చేశాం రిజర్వేషన్ల పెంపు చట్టం తెచ్చాం. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది. ఇందులో రాజకీయ జోక్యం ఉండదు ఇళ్లు లేని పేదలకు ఇళ్లు మొదటి దశలో 3500 నియోజకవర్గంలో ఉంటుంది.

## మృతిని కుటుంబాన్నికి ఆర్థిక సాయం అందజేత



**జయభేరి, శామీర్ పేట16:**

మండలం మజీద్ పూర్ గ్రామానికి చెందిన కనిశెట్టి సుందర్ రావు సతీమణి కనిశెట్టి శోభ మృతి చెందారు. కాగా ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని, అదేవిధంగా వారి కుటుంబానికి ప్రతి ఒక్కరు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వై. మల్లేష్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడూరి నర్మద, తుంకి స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకుడు కుడుముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను కట్టడి

■ ఆదిబట్లలో సాండ్ బజార్ ని ప్రారంభించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి

**జయభేరి, ఇబ్రహీంపట్నం :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సాండ్ బజార్ ను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీలో TGMDC ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వినియోగదారులకు సరసమైనా ధరలో ఇసుక ధరలు అందుబాటులో ఉంటాయాని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాండ్ బజార్ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని అన్నారు. వినియోగ దారులకు వీలుగా వారి అవసరాల మేరకు ఇసుక డోర్ డెలివరిని కూడా చేస్తుందన్నారు. ఎక్కడ అవినీతికి తావులేకుండా పక్కడబందిగా సాండ్ బజార్ కేంద్రాలను నిర్వహిస్తాం అన్నారు. దొడ్డు ఇసుక ప్రతి మెట్రిక్ టన్నుకు 1600 రూపాయలు, సన్న ఇసుక 1800 రూపాయలకే అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. 24/7 బుకింగ్ సౌకర్యం ఉంటుందని, 365 రోజులు ఇదే ధరకు లభిస్తుందని తెలిపారు.

సుమారు 1600 లారీలతో ఎక్కడకి కావలన్న ఇసుక రవాణా జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమం కోసజం పనిచేస్తుందని అన్నారు. సన్న బియ్యం పంపణి తో పేదవాడి కడుపు నింపుతున్నామని అన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చబోతున్నామని అన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల పంపణి కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చటానికి సంవత్సరం ఆలస్యం అయినా విషయం వాస్తవమే అని కానీ కెసిఆర్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేయటమే ఈ ఆలస్యనికి కారణమని అన్నారు. కెసిఆర్ చేసిన అప్పులకు మిత్తిలు కడుతు రాష్ట్రాన్ని అభివృద్ధి చెయటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సార్థ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

## ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్

■ శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన Dr. దాసోజు శ్రవణ్ కుమార్ శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



**జయభేరి, ఎల్బీనగర్:**

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం. బుధవారం ఉదయం హయత్ నగర్ టీ నగర్ కాలనీలోని మధుయాష్కి గౌడ్ నివాసంనందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనందు పిసిసి మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బానోత్ సుజాత నాయక్, రాగుల వెంకటేశ్వర రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నేతలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా, సేవాదళ్, ఎన్ ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ ప్రతినిధులు హాజరయ్యారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. డివిజన్ల వారిగా సమీక్షలు నిర్వహించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడం, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విషయాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించి.. వారి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది.

# దళిత రత్న అవార్డు గ్రహీతకు సన్మానం

■ సన్మానం చేస్తున్న కొమ్ము విజయ్ కుమార్

**జయభేరి, కొండపాక, ఏప్రిల్ 16 :**



కొండపాక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన జయంతోత్సవాల కార్యక్రమంలో భాగంగా.. రవీంద్ర భారతి హైదరాబాదులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సుమారు విద్యార్థి దశ మొదలుకొని 24 సంవత్సరాలుగా క్రియ శీలమైన పాత్ర పోషిస్తూ ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం కోసం సుదీర్ఘ కాలం పాటు ఉద్యమంలో పాల్గొన్న లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ సిద్దిపేట జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి జాతీయ నేత లింగంపల్లి శ్రీనివాస్ ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించి దళిత రత్న ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమాతరి బాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పుట్ల యేసు, కన్వీనర్ పుట్ల ప్రసాద్, పొన్నాల రాజేష్, కన్వీనర్ ముత్యాలు యాదగిరి, స్మార్ట్ ప్రకాష్ మాదిగ ఎంఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, పిన్నింటి శ్రీహరి ఎమ్మెస్పి సీనియర్ నాయకులు, లింగంపల్లి రాకేష్ ఎమ్మెస్సార్ జిల్లా కోకన్వీనర్, మరియు పుట్ల యేసు, బొడ్డు బాలరాజు, కొమ్ము భాను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి షాక్

■ పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**జయభేరి, దేవరకొండ :**

కాంగ్రెస్ పార్టీ నుంచి చందంపేట మండలం కంబాలపల్లి మాజీ ఎంపీటీసీ తో పాటు పలువురు, డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్ష




- తూర్పు జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

**జయభేరి, వరంగల్, ఏప్రిల్ 16 :**

తూర్పు జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు ప్రకటించింది.రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కర్ణాకర్, కార్యదర్శి ప్రమోద్ కుమార్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ పులి శరత్ కుమార్ జాతీయ నాయకులు యాంసాని శ్రీనివాస్, జిల్లా నాయకులు కొత్తపల్లి రమేష్, రడపాక ప్రదీప్ దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చున్న జర్నలిస్టులకు పూలమాలలు వేసి మద్దతు ప్రకటించారు.అనంతరం మాట్లాడుతూ ఎంతో కాలంగా రెండు పడక గదుల ఇళ్ల కోసం ఎదురు చూసిన జర్నలిస్టులకు నిరాశే మిగిలింది.అసెంబ్లీ ఎన్నికలకు ముందే తూర్పు పరిధిలోని అర్హులందరికీ కేటాయిస్తున్నట్లు బిల్డప్ ఇచ్చి తర్వాత తుస్సుమనిపించారు.అప్పటి మంత్రి కేటీఆర్ తో ప్రారంభోత్సవం చేయించడంతోపాటు కొందరికి ఇళ్లను కేటాయించిన అధికారులు,నాయకులు ఆ తర్వాత చేతులెత్తేశారు.అయితే నాయకుల మెప్పుకోసం ఇళ్ల కేటాయింపులో జాప్యం తగదంటూ సూచించారు.జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా నిలిచారు.పాత్రికేయులతోపాటు వారు కూడా కొద్ది సేపు దీక్షలో పాల్గొన్నారు. తూర్పు జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని కోరారు.అయితే నిర్వహణ లేకపోవడంతో రెండు పడక గదుల ఇండ్లు పోకిరీలు,మందుబాబులకు అడ్డాగా మారాయి.అందులో ఉన్న ఫర్నీచర్ ధ్వంసం చేయడంతో పాటు కిటికీలు, తలుపులు ఎత్తుకుపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ తో ఎన్నో సంవత్సరాల కాలంగా పోరాటం చేస్తున్న వరంగల్ తూర్పు జర్నలిస్టులకు దేశాయిపేట డబుల్ బెడ్ గృహాలు కేటాయించాలన్న న్యాయమైన డిమాండ్ నెరవేరెందుకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సహకారం అందజేస్తుందని చెప్పారు.

వరంగల్ తూర్పు నియోజకవర్గం జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఎల్లప్పుడూ జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకోవడమే కాకుండా ఎక్కడి వరకు అయినా వెళ్లి కొట్లాడడానికి సిద్ధంగా ఉన్నామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల నిరాహార దీక్ష రెండో రోజు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ మాట్లాడుతూ పార్టీలు మారిన,పాలకులు మారిన, మారని జర్నలిస్టుల పరిస్థితి.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన యొక్క నిధులు,కేంద్ర నిధులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి మేము కట్టించామని గొప్పగా చెప్పుకుంటున్నారు,కేంద్ర ప్రభుత్వ నిధులను ఈ రకంగా నిర్లక్ష్యం చేయడం సరికాదు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో గొప్పలు చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో జర్నలిస్టులకు కేటాయించినట్టు గొప్పగా చెప్పిన అప్పటి ఎమ్మెల్యే నరేందర్ పనితీరు విషయంలో శూన్యం.ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రి హోదాలో ఉండి జర్నలిస్టులను చిన్నచూపు చూస్తూ వారికి కేటాయించకపోగా వారు చేస్తున్న నిరాహార దీక్షపై ఎటువంటి స్పందన లేకపోవడం వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు తలదించుకునే విషయం.అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాల వలన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు ప్రస్తుతం మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడురి కరుణాకర్, కార్యదర్శి ప్రమోద్ కుమార్,ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ పులి శరత్ కుమార్,జిల్లా నాయకులు కొత్తపల్లి రమేష్, రడపాక ప్రదీప్ సీనియర్ పాత్రికేయులు జక్కు విజయ్ సూర్య ప్రకాశ్ ఈనాడు చిన్న బాబు సాక్షి టి నరేష్ సోటాల హరి టి వీ 9 పెరుమాళ్ళ మధు టీవీ 5 బండి రవి అజయ్ ఫోటో జర్నలిస్ట్ లు దాసరి శ్రీనివాస్ మాషుక్ ఇంద్ర రెడ్డి శ్రీహరి కమాటం వేణు జన్ను శ్యామ్ అశోక్ శంకర్ బండ్ల కరుణాకర్ తదితర నాయకులు స్థానికులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నాయకుడు

**జయభేరి, జగదేవ్పూర్, ఏప్రిల్ 16 :**

బ్రతుకు తెరువు కోసం వచ్చి జగదేవపూర్ ఎల్లమ్మ దేవాలయం వెనుకల పూరీ గుడిసె వేసుకుని ఇక్కడే జీవనం సాగిస్తున్నారు. బుధవారం చింతల భాగ్యమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందారు, భాగ్యమ్మకు భర్త వెంకటయ్య కుమారుడు ఉన్నారు. రోజు పని చేస్తేనే ఆరోజు పూట గడిచే పరిస్థితి వాళ్ళది. భాగ్యమ్మ మృతి చెందడంతో ఏం తోచని స్థితిలో ఉన్న కుటుంబాన్నీ స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు వారి నివాసానికి వెళ్లి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య, సడల కర్ణాకర్, మహేష్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ ను సన్మానం

- సన్మానం చేసిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక



**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 16 :**

గజ్వేల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు 202526 సంవత్సరానికి గాను ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోన్ని చెన్ రాజ్ పండరి ని వరుసగా రెండవ సారి అధ్యక్షునిగా గెలుపొందారు. మరియు ఉపాధ్యక్షునిగా శ్రీ పి. నరేష్ చారి,ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె.కర్ణాకర్, సంయుక్త కార్యదర్శిగా బింగి భాస్కర్, కోశాధికారిగా బి.ప్రశాంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మొహమ్మద్ అబ్దుల్ గఫర్,సిహెచ్ అశోక్,కే అరవింద్ రెడ్డి, మరియు బి అంజలి గార్లుని ఎన్నికల అధికారి వల్లం కొండ శ్రీనివాస్ తెలిపారు. అలాగే ఈ నూతన కార్యవర్గాన్ని స్థానిక అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంకచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ చెన్ రాజ్ పండరి మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని చేకూర్చిన న్యాయవాద బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ, బార్ అండ్ బెంచ్ సమర్థవంతంగా నడిచేలా చూసుకుంటానని , బార్ అభివృద్ధి కోసం తోడ్పడతానని,, అలాగే జూనియర్ న్యాయవాదుల అండగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అలాగే గజ్వేల్ లో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ కోసం కృషి చేస్తానని తెలిపారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 16 :**

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరిపల్లీ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గ్రామానికి మంజురైన ఇళ్ళ సంఖ్య, పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులు గ్రామములో త్వరగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలనీ, ఇంటిని 400600 స్క్వేర్ ఫీట్ లో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇసుక విషయమై లబ్ధిదారులు అడగగా, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను అందించాలని గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ కు సూచించారు. ఇట్టి కార్యక్రమములో హౌసింగ్ పీడీ దామోదర్ రావు, గజ్వేల్ డివిజన్ ఆర్డీవో చంద్రకళ, ఎంపీడీవో ప్రవీణ్, పంచాయత్ రాజ్ డి ఈ మరియు ఏ ఈ లు, మండల పంచాయతీ అధికారి దయాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి,పంచాయతీ కార్యదర్శులు అజారుద్దీన్, మీస్కిన్, అన్నపూర్ణ ,అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవలో పాల్గొన్న జాలే



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలంలోని మధనాపురం గ్రామ పరిధిలోని గ్రామ ప్రజలు నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామిలవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన చిత్రియాల శ్రీమంతులు నాయకులు జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు, PACS చైర్మన్ నరసింహారెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహ చంద్రయ్య రాజు మల్లయ్య ఆలయ అధ్యక్షులు ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

- పెంజర్ల అనంతపద్మనాభ స్వామి ఆలయ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మాజీ జెడ్పిటిసి మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి సహకారంతో అబ్బురపడేలా ఆలయం
- తెలంగాణలోనే ఒక ప్రాముఖ్యత గల ఆలయంగా తీర్చిదిద్దుతామని చెప్పిన
- రెండోసారి ఆలయ నూతన చైర్మన్ గా బెజవాడ అనిత రెడ్డి



**జయభేరి, కొత్తూరు, ఏప్రిల్ 16 :**

దైవచింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల అనంతపద్మనాభ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం ఎండోమెంట్ అధికారులు పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అనంత పద్మనాభ స్వామి ఆలయం రాష్ట్రంలో అరుదుగా ఉన్నాయని చెప్పారు.పెంజర్ల లోని అనంత పద్మనాభ స్వామి ఆలయం చూడచక్కగా తీర్చిదిద్దారని కితాబునిచ్చారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు ఈ ప్రకృతి తో పులకించి పోతారని చెప్పారు.

**పెంజర్ల ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి**

పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయ కమిటీ చైర్మన్గా బెజవాడ అనితారెడ్డి,డైరెక్టర్ గా కుమ్మరి రమేష్,మామిడి పద్మా రెడ్డి,శంకర్ యాదవ్, దేశాల రమేష్‌లను ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

**మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి సహకారం మరువలేనిది**

అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి సహకారం మరువలేనిదని గ్రామస్తులు, యువకులు,ఆలయ కమిటీ నూతన చైర్మన్ బెజవాడ అనితారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో మాట్లాడి సీసీ రోడ్డు వేసేందుకు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి ఎంతో కృషి చేశారని ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,రఘు,బాబర్ ఖాన్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,నందిగామ మండల అధ్యక్షుడు జంగ నరసింహ,మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, కుమారస్వామి గౌడ్,కొమ్ము కృష్ణ,దయ్యాల మల్లేష్,యువ నాయకుడు నవీన్ చారి, బోకుల రాజు,దేశాల జైపాల్, మాజీ కమిటీ సభ్యుడు నందిగామ సుధాకర్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈడి ముసుగులో ప్రతిపక్షాలపై భాజపా ప్రతీకార చర్యలు



- దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న మోదీ సర్కార్
- సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ధర్నా

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 16 :**

ఈడి ముసుగులో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్ష పార్టీలపై ప్రతీకార చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అంక్షారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడి అక్రమంగా చార్జిషీట్ దాఖలు చేయడానికి నిరసిస్తూ గజ్వేల్ సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు.

అధికారం కోసం ప్రధాని నరేంద్ర మోడీ దుర్మార్గ చర్యలకు ఒడిగడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను తన చెప్పు చేతల్లో ఉంచుకుంటూ నిర్వీర్యం చేస్తున్న ఆయనకు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో నిలదీస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై కక్ష తీర్చుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. అయితే 2012 లో అప్పటి బిజెపి ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి ఫిర్యాదు చేయగా, 13 ఏండ్ల అనంతరం ఈ అంశాన్ని తెరపైకి తేవడంలో అంతర్యాన్ని అర్థం చేసుకోవచ్చని అన్నారు.

అలాగే ఈనెల 25వ తేదీన నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంపై నిర్ణయం తీసుకుంటామని ప్రత్యేక కోర్టు ప్రకటించిన నాలుగు రోజుల్లోనే చార్జిషీట్ దాఖలు చేసి వేధింపులకు గురి చేయడం సహించరానిదని నిలదీశారు. దివంగత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన నేషనల్ హెరాల్డ్ పత్రికను అక్రమంగా సీజ్ చేయడంతో పాటు కేసులు బనాయిస్తే భయపడతారనుకోవడం వారి భ్రమే అవుతుందని స్పష్టం చేశారు.

చట్టబద్ధ పాలన ముసుగులో ప్రధాని మోడీ తన అధికారాలను దుర్వినియోగం చేస్తుండగా, కులాలు, మతాలు, ప్రాంతాల పేరిట దేశంలో చిచ్చుపెడుతున్నట్లు విమర్శించారు. అయితే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా బనాయిస్తున్న కేసులపై కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటం చేస్తుందని వివరించారు.



## కొనసాగుతున్న రామన్న కల్యాణ కానుక

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండమండలం మైనంపల్లి గ్రామంలో గత 5 సంవత్సరాలుగా ఆడపిల్ల వివాహ సమయంలో మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమీరాంసింగ్ నాయక్ తన సొంతంగా 2016 రూపాయలను రామన్న కల్యాణ కానుకను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సూచనతో అందిస్తున్నారు నేడు మైనంపల్లి బ్రీడ్జితాండకు చెందిన కీర్తిశేషులు ముడవత్ శంకర్ నాయక్ మంజి ల కుమార్తె సరిత వివాహం పోలేపల్లి పెద్దతాండకు చెందిన సాయికుమార్ తో జరిగింది ఈవివాహానికి హాజరై కానుకను అందించారు ఆయాన వెంట మాజీ ఉప సర్పంచ్ వెంకట్.మాజీ వార్డు సభ్యులు లచ్చిరామ్. హరి నాయక్.సందీప్ తదితరులు ఉన్నారు.

## స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని,శ్రీ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ లక్ష్మీ నర్సింహా స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షా నికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన మార్కెట్ చైర్మన్



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 16:**

నిన్న రాత్రి కురిసిన వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వంచే కొనుగోలు చేసే విధంగా అధికారుల దృష్టికి తీసువెళ్లి తక్షణ సహాయం అందేలా చూస్తామని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి హామీ ఇచ్చారు.

# రేవంత్ సర్కారును పడగొట్టేటందుకు సుపారి..?

- తెలంగాణ పాలిటిక్స్ లో కొత్త దుమారం
- హాట్ టాపిక్ గా దుబ్బాక ఎమ్మెల్యే వ్యాఖ్యలు
- కొత్త కామెంట్స్ పై మంత్రుల ఆగ్రహం
- ఆ మాటల వెనుక కేసీఆర్ ఉన్నారని విమర్శలు

**జయభేరి, హైదరాబాద్ :**



ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు డబ్బులు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారంటూ దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ప్రజాస్వామ్య బద్ధంగా ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంపైనా ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు డబ్బుల అంశాన్ని ఎవరూ ప్రస్తావించలేదు. అయితే కొత్త ప్రభాకర్ రెడ్డి మాత్రం వ్యాపారులు డబ్బులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే కుట్ర జరుగుతోందా? అన్న చర్చ మొదలైంది.

**అప్పుడు జాతర ఇప్పుడు పాతర..**

ఫిరాయింపులను ప్రోత్సహించటంలో కేసీఆర్‌కు ఘన చరిత్రే ఉంది. పదేండ్లు అధికారంలో ఉన్నపుడు టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్సీలు, నలుగురు ఎంపీలను ప్రలోభాలకు గురిచేసి ఒత్తిడి పెట్టి ఏదో ఒక రూపంలో బీఆర్ఎస్‌లోకి లాక్కున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. తాము అధికారంలో ఉన్నపుడు ఎలాంటి పనులుచేసినా చట్టబద్ధమే, అంతా న్యాయబద్ధంగా చేసినట్లేనని, అదేపనిని తాము ప్రతిపక్షంలో ఉన్నపుడు అధికార పార్టీ చేస్తే రాజ్యాంగవిరుద్ధం, చట్టవ్యతిరేకం, ప్రజాస్వామ్యానికి పాతర అనే విషయాలు గుర్తుకొస్తాయనే విమర్శలున్నాయి. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తమ పార్టీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేరినప్పుడు జాతర చేసుకున్న గులాబీ నేతలు.. ఇప్పుడు ప్రజాస్వామ్యానికి పాతరంటూ గగ్గోలు పెడుతుండటం గమనార్హం.

**ఎమ్మెల్యేలను కొంటరా:**

కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారన్న ఆరోపణలు కాంగ్రెస్ వైపు నుంచి వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేల బలం కేవలం 28 మాత్రమే.
అధికారంలోకి రావాలంటే ఇంకా 33 మంది ఎమ్మెల్యేలు కావాలి.
ప్రభుత్వాన్ని పడగొట్టడం కాదు కాదా.. కనీసం అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సరిపోయేంత బలం కూడా లేదనేది నిష్టుర సత్యం. కానీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాత్రం ఈ వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొట్టమొదటి సారి డబ్బుల అంశం తెరపైకి రావడం కొత్త దుమారంగా మారింది.



# చెట్లను కొట్టే అధికారం ఎవరిచ్చారు

- రాష్ట్ర ప్రభుత్వానికి చురకలంటించిన సుప్రీం

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 16:**

హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ భూముల్లో చెట్లు నరికివేయడంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సీరియస్ అయింది. చెట్ల పునరుద్ధరణకు ప్రణాళికతో రావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తి లేదని తేల్చి చెప్పింది. తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది. భూముల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారు..? ఎంత కాలంలో పూర్తి చేస్తారు..? జంతువులను ఎలా సంరక్షిస్తారు..? అనే అంశాలపై ప్రణాళికను 4 వారాల్లోగా సమర్పించాలని కోర్టు ఆదేశించింది.జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును నేడు విచారించింది. చెట్లను ఇష్టానుసారంగా నరికివేయడాన్ని సమర్థించుకోవడం సరికాదని ప్రభుత్వానికి చురకలంటించింది. చెట్ల పునరుద్ధరణపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక ప్రణాళికతో రావాలని కోర్టు ఆదేశించింది. చెట్లు కొట్టేసే ముందు 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ముందస్తు అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టంగా చెప్పాలంది. అనుమతులు తీసుకోకుండా చెట్లు కొట్టివేసినట్లు తేలితే తెలంగాణ సీఎస్ సహా సంబంధిత అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించింది. వారిని కాపాడాలనుకుంటే.. విధ్వంసం సృష్టించిన 100 ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరింది. చెట్ల పునరుద్ధరణను వ్యతిరేకిస్తే.. ఆ భూముల్లోనే తాత్కాలిక జైలును కట్టి వారిని అందులోకి పంపుతామని ధర్మాసనం హాట్ కామెంట్స్ చేసింది. కోర్టు నోటీసు లేకుండా వివాదాస్పద భూమిలో ఒక్క చెట్టు కూడా నరకొద్దని ఆదేశించింది. తీర్పు వెలువరించిన తర్వాత కూడా ఆ ప్రాంతంలో బుల్డోజర్లు ఎందుకున్నాయని ప్రశ్నించింది. ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు సమాధానమిస్తూ.. ప్రతిపక్షాలు ఫేక్ వీడియోలతో ప్రభుత్వంపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశాయని తెలిపారు. తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది. భూముల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారు..? ఎంత కాలంలో పూర్తి చేస్తారు..? జంతువులను ఎలా సంరక్షిస్తారు..? అనే అంశాలపై ప్రణాళికను 4 వారాల్లోగా సమర్పించాలని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

**సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ పాటించకపోతే జైలు తప్పదు..**

1996లో సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చెట్టు కొట్టేసే ముందు పర్మిషన్ తీసుకున్నారా లేదా అని బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. అనుమతులు తీసుకున్నాకే ఆ భూముల్లో జామాయిల్ చెట్లు, కంప, పొదలను తొలగింపు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు లాయర్ అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు తెలిపారు. రాష్ట్రంలో వాల్టా చట్టం అమల్లో ఉందని, ప్రభుత్వం దాని ప్రకారం చర్యలు తీసుకుందని అమికస్ క్యూరీ చెప్పారు. ఒకవేళ పర్మిషన్ లేకుండా చెట్లు తొలగించినట్లు అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా కొందరు అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని గవాయ్ హెచ్చరించారు.కంచ గచ్చిబౌలి భూములను రూ.10 వేల కోట్లకు మార్టిగేజ్ చేశారని కేంద్ర సాధికార కమిటీ నివేదికలో చెప్పినట్లు అమికస్ క్యూరీ సుప్రీం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఆ భూములను ప్రభుత్వం అమ్ముతుందా, మార్టిగేజ్ చేస్తున్నారా అనేది తమకు అనవసరమని ధర్మాసనం చెప్పింది.

# దామెర మండల కేంద్రంలో బ్యాంకు శాఖ ఏర్పాటు చేయండి

- కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బీజేపీ

**జయభేరి, పరకాల, ఏప్రిల్ 16:**



హనుమకొండ జిల్లా, దామెర మండలం భారతీయ జనతా పార్టీ దామెర మండల అధ్యక్షుడు వెల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, దామెర మాజీ సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి, బత్తుల సుమంత్‌తో జిల్లా కలెక్టర్‌ను కలిసి దామెర మండల కేంద్రంలో తక్షణమే బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత తొమ్మిదేళ్లుగా దామెర మండల కేంద్రంగా కొనసాగుతున్నా, ఇప్పటికీ బ్యాంకింగ్ సదుపాయాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నక్సలైట్ బెదిరింపుల కారణంగా వరంగల్ పట్టణానికి తరలించబడింది అని తెలిపారు.
బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేకపోవడం గ్రామీణాభివృద్ధిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రజల ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే దామెరలో బ్యాంకు శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.
ప్రస్తుతం దామెర మండలంలో ఎంఆర్ఓ, ఎంపిడిఓ, పోలీస్ స్టేషన్ వంటి కీలక ప్రభుత్వ శాఖలు ఉన్నప్పటికీ, బ్యాంక్ లేకపోవడం వల్ల లాదెళ్ల, కోగిల్వాయి, సింగరాజుపల్లి, వెంకటాపూర్, ఒగులాపూర్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులు, డ్వాక్రా సభ్యులు, చిన్న వ్యాపారులు, పింఛన్ దారులు, ఉద్యోగులు అందరికీ బ్యాంకు లేనిదే అనేక సమస్యలు ఎదురవుతున్నాయని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ విషయమై కలెక్టర్ స్పందించి, సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# తాడి గ్రామాన్ని సురక్షితమైన ప్రాంతానికి తరలించాలి

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలంలో ఫార్మా కాలుష్య కోరల్లో చిక్కుకున్న తాడి గ్రామాన్ని సురక్షితమైన ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తాడిగ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాన్ని వెంటనే సురక్షితమైన ప్రాంతానికి తరలించాలని రీ సర్వే నిర్వహించాలని మేజర్ కుమార్తెలు, కుమారుడులు లెక్కించాలని అలాగే భవనాల అంచనా వేయాలని 2013 భూ సేకరణ చట్ట ప్రకారంగా నష్టపరిహారం చెల్లించాలని గ్రామాన్ని వెంటనే తరలించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.
కాలుష్యం వల్ల అనేక జబ్బులతో శతమాతమవుతున్నారని అన్నారు. పెద్ద తాడి, చిన్న తాడి, కాలనీ వెంటనే తరలించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారని ప్రభుత్వం పాలకులు ఈ విషయాన్ని గమనించాలని గని శెట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఖండేపల్లి అప్పలరాజు, పితాని సన్యాసిరావు, కండేపల్లి పెంటయ్య, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# కంచ గచ్చిబౌలి పై సుప్రీం తీర్పును స్వాగతించిన కేటీఆర్

**జయభేరి, హైదరాబాద్ :**

కంచ గచ్చిబౌలి పైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి, హృదయపూర్వకంగా స్వాగతం తెలుపుతుందని కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అయన స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయం అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం ఇదని అన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు హైదరాబాద్తో పాటు తెలంగాణ పర్యావరణ పరిరక్షణకు గొప్ప ఊతం. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి అడవిని కాపాడి, హైదరాబాద్ భవిష్యత్తు కోసం నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నది. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ మా పార్టీ వాదనను బలపరుస్తున్నది. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. ర్. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్గా మారాడని విమర్శించారు.



# సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- పేదవాడి కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ

**జయభేరి, పరకాల, ఏప్రిల్ 16:**

బుధవారం పరకాల నియోజకవర్గంలోని గీసుకొండ మండల కేంద్రంలో దౌడు సంపత్ రాజకుమారిల సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారద, అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు. అనంతరం లబ్ధిదారులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని, సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పేదలు సన్నబియ్యం తినాలనే లక్ష్యంతోనే సన్న బియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో ఇందిరమ్మ అభయస్తం పేరుతో 9 రకాల సరుకుల కిట్లను పంపిణీ చేయబోతున్నాం అన్నారు.

# టెక్స్‌టైల్ పార్కును సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి.. కలెక్టర్ సత్య శారద



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 16:**

బుధవారం పరకాల నియోజకవర్గంలోని గీసుకొండ, సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి సందర్శించి, గణేష్ ఏకోటెక్ కంపెనీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన కల్పించాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 16:**

బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి నియోజకవర్గాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గాల్లోని గ్రామాల్లో భూభారతి చట్టం ప్రణాళిక బద్ధంగా ప్రజల్లో గ్రామ సభల ద్వారా అవగాహన కల్పించే షెడ్యూల్ పై, ఇందిరమ్మ ఇళ్ల అర్హుల ఎంపిక, నేషనల్ గ్రీన్ హైవే ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లింపు, ఎయిర్ పోర్ట్ భూ సేకరణ పురోగతి, తదితర అంశాలపై కులంకశంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శంకర్, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, ఎఫ్ ఆర్ ఓ సందీప్, తాసిల్దార్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**జయభేరి, కోదాడ :**

ప్రకృతి వైపరీత్యాలతో రైతులు నష్టపోవడం బాధాకరమని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతులతో మాట్లాడారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాలతో చనుపల్లి, పాలవరం గ్రామాల్లో ఐకెపి ధాన్యం కేంద్రాలు పొడిగించడం జరిగింది అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ధాన్యం అమ్మిన రైతులకు అందిస్తుందన్నారు. ఆకస్మిక వర్షాలు గాలి దుమారంసో రైతులు ఇబ్బంది పడుతున్నారని, వాటి పట్ల రైతులు జాగ్రత్త వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని ఐకెపి సిబ్బందినీ కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డేగ కొండయ్య, ఏపిఎం లక్ష్మి, వ్యవసాయ అధికారి అన్వేష్, గ్రామ కార్యదర్శి, పాలారం గ్రామ శాఖ మట్టపల్లి రామకోటయ్య, కృష్ణారెడ్డి, మట్టపల్లి నరేష్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# గద్దర్ అవార్డుల జ్యూరీ చైర్‌పర్సన్‌గా జయసుధ

తెలుగు సినీ పరిశ్రమకు గద్దర్ అవార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. 2014 జూన్ నుంచి డిసెంబర్ 2023 వరకు విడుదలైన సినిమాలకు ఈ ఏడాది అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించింది. గద్దర్ పేరుతో నిర్వహించనున్న ఫిల్మ్ అవార్డుల కోసం ప్రత్యేకంగా జ్యూరీ కమిటీని బుధవారం నియమించారు. చైర్‌పర్సన్‌గా ప్రముఖ నటి జయసుధ నియామకమయ్యారు. జ్యూరీ కమిటీ మొత్తం 15 మంది సభ్యులంటారు. ఈ క్రమంలో జయసుధ అధ్యక్షతన కమిటీ తొలి సమావేశం బుధవారం జరిగింది. నగరంలోని ఎఫ్‌డీసీ మీటింగ్‌లో హాల్‌లో జరిగిన సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు పాల్గొన్నారు. ప్రభుత్వం 14 సంవత్సరాల తర్వాత సినీ రంగానికి అవార్డులను ఇస్తున్నదని.. గద్దర్ అవార్డులకు జాతీయస్థాయి గుర్తింపు దక్కేలా జ్యూరీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. అవార్డుల కోసం ఈ సారి 1,248 నామినేషన్లు అందాయి. వ్యక్తిగత కేటరిలో 1172, ఫీచర్ సినిమాలు, బాలల చిత్రాలు, డాక్యుమెంటరీలు సహా వివిధ విభాగాల సినిమాలకు 76 దరఖాస్తులు వచ్చాయని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ హరీశ్ పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి స్క్రీనింగ్ జరుగుతుందని, అనంతరం అవార్డులు ప్రకటించనున్నట్లు జ్యూరీ సభ్యులు వివరించారు.

# దేవీశ్రీ ప్రసాద్‌కు ఏపీ పోలీసుల షాక్



టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ (డీఎస్‌పీ)కి ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఊహించని షాక్ ఇచ్చారు. ఏప్రిల్ 19న విశాఖపట్నంలోని విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్‌లో డీఎస్‌పీ నిర్వహించాలనుకున్న లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌కు విశాఖ పోలీసులు అనుమతి నిరాకరించారు. భద్రతా కారణాల రీత్యా ఈ కార్యక్రమానికి పర్మిషన్ ఇవ్వలేమని సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. ఇటీవల విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్‌లోని ఆక్వా వరల్డ్‌లో ఓ బాలుడు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన ఈ నిర్ణయానికి కారణమైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో భద్రతా ఆందోళనలతో పోలీసులు కాన్సర్ట్‌కు అనుమతి ఇవ్వలేదు. అయితే, ఈ కార్యక్రమం కోసం నిర్వాహకులు ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లో భారీ సంఖ్యలో టికెట్లు విక్రయించబడ్డాయి. చివరి నిమిషంలో అనుమతి రద్దు కావడంతో డీఎస్‌పీ, నిర్వాహకులతో పాటు టికెట్లు కొనుగోలు చేసిన అభిమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కాన్సర్ట్‌ను మరో తేదీకి రీషెడ్యూల్ చేస్తారా లేక వేరే వేదికకు మారుస్తారా అనే దానిపై స్పష్టత రాలేదు. ఈ ఘటన టాలీవుడ్ అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది.



# ఏం అందం.. ఏం వయ్యారం..!

కుర్రాళ్లు రాధిక అని ముద్దుగా పిలుచుకునే నేహశెట్టి. పూరీ డైరెక్షన్‌లో వచ్చిన మెహబూబా సినిమా ద్వారా నేహా.. టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాలో అందంతో ఆకట్టుకుంది. ఈ బ్యూటీ మాత్రం కుర్రాళ్లకు కనెక్ట్ అయింది. దీంతో అందాల ఆరబోతకు తెరతీసింది. ఆ తర్వాత వచ్చిన నేహ సినిమా గల్లీ రౌడీ కూడా ఆడలేదు. నెక్ట్స్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రంలో అతిథి పాత్రలో మెరిసింది. ఇలా అపజాయాల బాటలో ఉన్న నేహాకు... డిజే టిల్లు దిమ్మతిరిగిపోయే సక్సెక్ ఇచ్చింది. రాధిక పాత్రలో ఆమె జీవించింది అనే చెప్పాలి. ఈ మూవీ తర్వాత నేహాను చాలామంది రాధిక అనే పిలుస్తున్నారు. ఇదే ఊపులో.. యంగ్ హీరో కార్తికేయ సరసన బెదురులంక.. కిరణ్ అబ్బవరం సరసన రూల్స్ రంజన్ సినిమాలు చేసింది. కానీ ఆ సినిమాలు సక్సెస్ అవ్వలేదు. టిల్లు స్క్వేర్‌లో అతిథి పాత్ర వేసి. రాధికగా మళ్లీ రంజింపజేసింది. ఆ తర్వాత విశ్వక్ సేన్ సరసన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా నటించగా.. అది సో సోగా ఆడింది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో సినిమాలు ఏం లేవు. ఇక సినిమాలన్నీ సంగతి పక్కనపెడితే.. సోషల్ మీడియాలో అమ్మడి ఫోటోల రచ్చ మాములుగా ఉండదు. నిత్యం హాట్ హాట్ ఫొటోస్‌తో నేహా కొంటెకారును కవ్విస్తూ ఉంటుంది.



# సాన్వే మేఘన మెరుపులు..

సాన్వే మేఘన ప్రధానంగా తెలుగు సినిమా పరిశ్రమలో నటిస్తుంది. ఆమె తన నటనా నైపుణ్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, యువ నటిగా మంచి గుర్తింపు పొందింది. తన నటనతోపాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. సాన్వే మేఘన **1998** సెప్టెంబరు **12**న తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌లో జన్మించింది. ఆమె తల్లిదండ్రులు మందుముల వంశీ కిషోర్, పద్మ. ఆమె తన విద్యాభ్యాసాన్ని బాల్డ్విన్ గర్ల్స్ హైస్కూల్‌లో పదవ తరగతి వరకు పూర్తి చేసి, ఆ తర్వాత సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజీ నుండి డిగ్రీ సాధించింది. విద్యార్థిగా ఉన్న సమయంలో క్యాంపస్‌లో జరిగే సినిమా షూటింగ్స్‌లో పాల్గొనడం ద్వారా నటనపై ఆసక్తి పెంచుకుంది. ఒక సీరియల్ ఆడిషన్ ద్వారా ఆమె నటనా రంగంలోకి ప్రవేశించింది. సాన్వే మేఘన తన సినీ ప్రస్థానాన్ని **2019**లో విడుదలైన సైరా నరసింహారెడ్డి సినిమాతో ప్రారంభించింది. ఈ చిత్రం ఆమెకు సినిమా రంగంలో మొదటి అడుగుగా నిలిచింది. ఆ తర్వాత ఆమె పలు తెలుగు సినిమాల్లో నటించి, తన నటనతో ప్రేక్షకులు మరియు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. సైరా నరసింహారెడ్డి, పిట్ట కథలు, బిలాల్‌పూర్ పోలీస్ స్టేషన్, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, పుష్పక విమానం సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే ఇటీవల తమిళ్ లోనూ ఓ సినిమా చేసి పేక్షకులను మెప్పించింది. ఈ చిన్నది.




# ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్..

ఈ మధ్య టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ మొదలైన విషయం తెలిసిందే. ఏదైన హీరో బర్త్ డే వస్తుందంటే చాలు సెలబ్రేషన్స్‌తో పాటు సదరు హీరో సూపర్ సినిమాలని రీరిలీజ్ చేస్తూ ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇస్తున్నారు. మరి కొద్ది రోజులలో ఎన్టీఆర్ బర్త్ డే రానుండగా, ఈ సందర్భంగా ఎన్టీఆర్‌రాజమౌళి కాంబోలో వచ్చిన యమదొంగ చిత్రాన్ని రీరిలీజ్ చేయనున్నారట. 2007లో విడుదలైన సోషియో ఫాంటసీ చిత్రంలో మోహన్ బాబు, ఆలీ, మమతా మోహన్ దాస్, ప్రియమణి, నవనీత్ కౌర్, మాస్టర్ శ్రీ సింహా నటించారు. మోహన్ బాబు యముడిగా, ఎన్.టి.ఆర్. మానవుడిగా అదరగొట్టేశారు. ఇందులోని సాంగ్స్ కూడా సూపర్ హిట్. ఎన్టీఆర్ బర్త్ డే మేం 20న కాగా,ఈ సందర్భంగా 'యమదొంగ' సినిమాను మే 18వ తేదీన రీరిలీజ్ చేస్తున్నారు.. ఆ రోజుతో పాటు 19, 20వ తేదీలలో కూడా ఈ చిత్రం థియేటర్లలో సందడి చేస్తుంది. యమదొంగ'గా ఎన్టీఆర్ హంగామా థియేటర్లలో ఆ మూడు రోజులే ఉంటుంది అని అనుకుంటే పొరపాటు పడ్డట్టే. ప్రేక్షకుల ఆదరణని బట్టి ఈ మూవీని కంటిన్యూ చేసే ఛాన్సులు కూడా లేకపోలేదు.. ఈ విషయాన్ని మైత్రీమూవీస్ నిర్మాణ సంస్థ తెలియజేసింది. మైత్రీ అధినేత చెర్రి, ఊర్మిళ నిర్మాతలుకాగా, రమా రాజమౌళి సమర్పణలో ఈ చిత్రం రూపొందింది.

యుముడి పాత్రలో మోహన్ బాబు చేస్తేనే సినిమా చేయగలనంటూ రాజమౌళి పట్టుబట్టాడు.యముడుకి, ఎన్.టి.ఆర్.కు మధ్య యమలోకంలో సాగే డైలాగ్ లు ప్రతి ఒక్క ప్రేక్షకుడిని ఎంతగానో అలరిస్తుంటాయి. భవిష్యత్తులో కూడా ఈ చిత్రాన్ని మళ్లీ విడుదల చేయడానికి అడ్వాన్స్డ టెక్నాలజీ ద్వారా 'యమదొంగ' సినిమా ప్రింట్ 8కేలో రీస్టోర్ చేశారు. అయితే ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు 4కేలో స్పెషల్ షోస్ వేయడానికి రెడీ అయ్యారు. ఏపీ, తెలంగాణ... ఈ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికాలోనూ ఎంపిక చేసిన కొన్ని థియేటర్లలో ఈ సినిమా మళ్లీ విడుదల కానుంది. కొత్త వర్షన్‌లో విడుదల కానున్న యమదొంగ చిత్రం ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com